బ్రాహ్మణులను సంఘటితం చేయాలి

● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు



రవికుమార్‌ను సత్కరిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

రాంనగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణులను సంఘటితం చేసి అన్ని రంగాల్లోనూ సాధికారత సాధించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఐటీ, సమాచార శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అఖిల భారత బ్రాహ్మణ ఫెడరేషన్ సెక్రటరీ జనరల్‌గా నూతనంగా ఎన్నికైన ద్రోణంరాజు రవికుమార్ బుధవారం మంత్రి శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవికుమార్‌ను సత్కరించిన మంత్రి ఫెడరేషన్ కార్యకలాపాలను మరింత క్రియాశీలకం చేయాలన్నారు. బ్రాహ్మణులను సంఘటితం చేసి సాధికారత సాధించాలన్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించేలా చూడాలన్నారు. 15ఏళ్ల విరామం తదుపరి తెలుగు రాష్ట్రాలకు చెందిన వారికి జాతీయ సెక్రటరీ పదవి దక్కడం శుభపరిణామమని అన్నారు. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఫెడరేషన్ మాజీ అధ్యక్షుడు తులసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఉప్పు సత్తయ్యను సన్మానిస్తున్న పూర్వవిద్యార్థులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చిక్కడపల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): టేకుమట్ల గ్రామ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చిక్కడపల్లిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో బుధవారం జరిగింది. వివిధ రంగాల్లో స్థిరపడి తదుపరి విశ్రాంత జీవితం గడుపుతున్న సుమారు 100మందికి పైగా పాల్గొని టేకుమట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ప్రొఫెసర్ ఉప్పు సత్తయ్యను సత్కరించారు. ఆయన మాట్లాడుతూ విద్య ప్రాధాన్యత ప్రతి వారూ నేటి తరానికి తెలిపి సమాజానికి మంచి పౌరులను అందించాలని చెప్పారు. క్రమశిక్షణ అంకితభావం ఉంటే లక్ష్యాలు సాధించవచ్చునని వివరించారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొ. వెంకటరత్నం, యువ కళావాహిని ఉపాధ్యక్షులు ఎంఎ హమీద్, ముత్తయ్య, వెంకటేశ్వర్లు, దుర్గం వెంకటరత్నం పాల్గొన్నారు.



పీపుల్స్‌పార్క్ అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ పావనివినయ్‌కుమార్

పార్కుల అభివృద్ధి పనులకు చర్యలు

చిక్కడపల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): డివిజన్‌లోని పార్కుల అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని గాంధీనగర్ కార్పొరేటర్ ఎ. పావనివినయ్‌కుమార్ వివరించారు. డివిజన్‌లోని పార్కుల అభివృద్ధి చర్యల్లో భాగంగా బుధవారం చిక్కడపల్లిలోని వివేక్‌నగర్ పీపుల్స్ పార్క్‌లో చేపట్టిన అభివృద్ధి పనులను పావనివినయ్‌కుమార్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్క్ చుట్టూ కాంపౌండ్‌వాల్, పెయింటింగ్, లైట్ల ఏర్పాట్లు తదితర పనులను త్వరలో పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంటు జాయింట్ కన్వీనర్ ఎ. వినయ్‌కుమార్, పార్టీ నేతలు పి. నర్సింగ్‌రావు, ప్రశాంత్, పీపుల్స్‌పార్క్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ప్రేమ్‌కుమార్, గణేశ్, ఆంజనేయులు, సుబ్బారావు, జితేందర్, లింగరాజ్, రాంచందర్, రజనీకాంత్ పాల్గొన్నారు.

శ్మశానవాటికల్లో క్లీన్ అండ్ గ్రీన్



శ్మశానవాటికలో చెత్త, మట్టికుప్పలు, వ్యర్థాలను పరిశీలిస్తున్న జీహెచ్‌ఎంసీ డీఈఈ సన్నీ

రాంనగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : దీపావళి పండగను పురస్కరించుకుని శ్మశానవాటికల్లో క్లీన్ అండ్ గ్రీన్, చెత్త, మట్టికుప్పలు, వ్యర్థాల తొలగింపు చేపడుతున్నట్లు జీహెచ్‌ఎంసీ ఇంజనీరింగ్ విభాగం డీఈఈ సన్నీ పేర్కొన్నారు. బుధవారం అడిక్‌మెట్ డివిజన్‌లోని అంజయ్యనగర్, వడ్డెరబస్తీ, అంబర్‌నగర్‌లోని శ్మశానవాటికల్లో పేరుకుపోయిన చెత్త, మట్టికుప్పలు, వ్యర్థాలను జీహెచ్‌ఎంసీ ముషీరాబాద్ సర్కిల్ అధికారులు సిబ్బందితో తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్మశానవాటికల్లో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంతో పాటు నూతన లైట్లు ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ అడిక్‌మెట్ డివిజన్ అధ్యక్షుడు పాశం సాయికృష్ణయాదవ్, నాయకులు, కార్యకర్తలు, జీహెచ్‌ఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు లక్ష్మణ్‌కుమార్ తదితరులు

నల్లకుంట, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీశ్రేణులు కృషి చేయాలని బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు కె.లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం నల్లకుంట డివిజన్‌కు చెందిన బీజేపీ నేతలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని రహమత్‌నగర్ డివిజన్‌లోని పలు కాలనీలు, బస్తీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం రహమత్‌నగర్ డివిజన్ పార్టీ కార్యాలయంలో జరిగిన బూత్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో కమలం విజయమే లక్ష్యంగా పార్టీశ్రేణులు అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ప్రశాంత్, నవీన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ రాంనగర్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా చంద్రమోహన్‌గౌడ్, ఉదయ్‌కుమార్‌గుప్తా



చంద్రమోహన్‌గౌడ్



ఉదయ్‌కుమార్‌గుప్తా

రాంనగర్ : ముషీరాబాద్ నియోజకవర్గంలోని రాంనగర్ డివిజన్ టీడీపీ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా చంద్రమోహన్‌గౌడ్, ఉదయ్‌కుమార్‌గుప్తాలు నియమితులయ్యారు. వీరి నియామకాన్ని దోమలగూడలోని పార్టీ నగర కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ నగర అధ్యక్షుడు పి.సాయిబాబా, ప్రధాన కార్యదర్శి మాజీ కార్పొరేటర్ పలుస బాల్‌రాజ్‌గౌడ్ బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీని సంస్థాగతంగా పటిష్టం చేయడానికి డివిజన్ కమిటీల నియామకం చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీకి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు సంస్థాగత ఎన్నికల ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం అంకితభావంతో అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పదవులు అప్పగించినందుకు పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం అరవింద్‌కుమార్ గౌడ్, బక్క నర్సింహులు, పి.సాయిబాబలకు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదానికి గురైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

హైటెక్ సిటీ : గుర్తుతెలియని వ్యక్తిని ఆటో ఢీకొట్టిన ఘటనలో వ్యక్తికి తీవ్ర గాయాలై ఉస్మానియా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. మాదాపూర్ ఎస్‌ఐ బాల్‌రామ్ తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 35 ఏళ్ల వయస్సు గల వ్యక్తి ఈనెల 13న రాత్రి తాడి కాంపౌండ్ సిగ్నల్ నుంచి పర్వత్‌నగర్ వైపు నడుచుకుంటూ వెళ్తున్నాడు. వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఆటో అతడిని ఢీకొట్టింది. స్థానికుల సమాచారం మేరకు 108 సిబ్బంది అక్కడకు చేరుకుని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. అయితే అతడు చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు ఎస్‌ఐ తెలిపారు. అతడి కుడిచేతిపై హిందీలో మహదేవ్ అనే అక్షరాలు ఉన్నాయని, వివరాలు తెలిసిన వారు మాదాపూర్ పోలీసులకు 8712663119 నంబర్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని మానుకోవాలి

ఐఎఫ్‌టీయూ నేతల డిమాండ్

చిక్కడపల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని మానుకోవాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని తెలంగాణ కార్మిక కమిషనర్ కార్యాలయం ఎదుట ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం(ఐఎఫ్‌టీయూ) ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్ర ధాన కార్యదర్శులు జి. అనురాధ, జి. నాగయ్య, ఎం. శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 28లక్షల మందికి పైగా భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులున్నారని వీరిపై ఆధారపడిన వారి కుటుంబ సభ్యులను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్రంలో కోటిన్నర మంది వరకు ఉంటారన్నారు. పోరాటాల ఫలితంగా 1996లో భవన నిర్మాణ కార్మికుల చట్టం వచ్చిందని, భవన, ఇతర నిర్మాణాల్లో పనిచేస్తున్న 37 రకాలైన కార్మికుల సంక్షేమానికి సంబంధించి 12 రకాలైన సంక్షేమ పథకాలు భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా అమలు చేయబడుతున్నాయన్నారు. సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించే చర్యలపై పునరాలోచన చేయాలని, రాష్ట్రంలోని 28లక్షల భవన, ఇతర నిర్మాణ కార్మికుల మెడకు ఉరితాడు బిగించడాన్ని మానుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో జీవో నెంబర్ 12ను సవరించి నాలుగు స్కీములను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.



కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న ఐఎఫ్‌టీయూ నేతలు, కార్మికులు

కార్మిక శాఖ కమిషనర్‌కు వినతి

రాంనగర్: భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో జీవో నెంబర్ 12ను నాలుగు స్కీమ్‌లను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని ఉపసంహరించుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వమే ఈ స్కీమ్ బాధ్యతను తీసుకోవాలని ఐఎఫ్‌టీయూ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించడాన్ని మానుకోవాలని కోరుతూ కమిషనర్ ఆఫ్ లేబర్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఎం.శ్రీనివాస్, జి.అనురాధ, జి.నాగయ్య మాట్లాడుతూ భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో అన్ని కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని, కార్మిక సంఘాల ప్రమేయం లేకుండా బోర్డు నిధులను కార్మికుల సంక్షేమానికే ఖర్చు చేయాలన్నారు. భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను ప్ర భుత్వం ఇతర పథకాలకు మళ్లించరాదని, కార్మికుల పెండింగ్ దరఖాస్తుల ను ఎలాంటి జాప్యం, ఆటంకాలు కల్పించకుండా వెంటనే పరిష్కరించాల ని, వెల్ఫేర్ బోర్డు నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జి.పటేల్, ఎం. మోహన్, డి.మధు, బి.నర్సింగ్‌రావు, కె.శ్రీను, బి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న ఐఎఫ్‌టీయూ నేతలు

డీజీపీ శత్రుజిత్‌సింగ్‌ను అరెస్టు చేయాలి : కృష్ణస్వరూప్

కవాడిగూడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): దళిత ఐపీఎస్ అధికారి పూరన్‌కుమార్‌పై కులవివక్షత, వేధింపులకు గురిచేసి ఆయన ఆత్మహత్యకు కారణమైన హరియాణా డీజీపీ శత్రుజిత్‌సింగ్‌పై ఎస్సీఎస్టీ చట్టం కింద కేసు నమోదు అయిందని, ఆయన అరెస్ట్‌కు కేంద్రహోంశాఖ హరియాణా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ డిమాండ్ చేశారు. బుధవారం దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో లిబర్టీ చౌరస్తాలో డీజీపీని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణస్వరూప్ మాట్లాడుతూ అదనపు డీజీపీ స్థాయి వంటి ఉన్నతమైన పదవుల్లో ఉన్న దళిత ఐపీఎస్ అధికారిపై కుల అణచివేత వేధింపులకు పాల్పడి పూరన్‌కుమార్ మరణానికి కారణమైన ఆ రాష్ట్ర డీజీపీని కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. పూరన్‌కుమార్ మరణానికి కారణమైన వ్యక్తులను అరెస్టు చేయకపోతే జాతీయ స్థాయిలో ఉద్యమం చేపడతామని ఆయన పేర్కొన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నరసింహచారి, జాతీయ ప్రజాస్వామిక కూటమి వర్కింగ్ ప్రెసిడెంట్ జెఎస్‌రావు, మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, దళిత బహుజన పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ గణేశ్, నాయకులు సుబ్బారావు, సుచంద్ర పాల్గొన్నారు.



లిబర్టీ చౌరాస్తాలో నిరసన వ్యక్తం చేస్తున్న దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చిక్కడపల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఆజామాబాద్ డివిజన్, హైదరాబాద్-2 పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా ఉండదని సీబీడీ ఏడీఈలు నాగేశ్వరరావు, వినోద్ కుమార్ తెలిపారు. చెన్నారెడ్డినగర్, బసంత్‌కాలనీ, పార్శిగుట్ట 11 కేవీ విద్యుత్ ఫీడర్ల పరిధిలో ఉదయం 10 నుంచి 11గంటల వరకు, లిటిల్ ఫ్లవర్ పరిధిలో 10 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు, కూచిపూడి పరిధిలో 10 నుంచి 2 వరకు, దోమలగూడ, ఆర్‌కె మఠ్ పరిధిలో 11 నుంచి 12 వరకు, మూన్‌కేఫ్, చిక్కడపల్లి, నిజాంకాలేజీ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

18న ఇంద్రసేనారెడ్డి వర్ధంతి

నల్లకుంట, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేనారెడ్డి ప్రథమ వర్ధంతి ఈనెల 18న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ఆయన సోదరుడు ఎస్.హరినాథరెడ్డి తెలిపారు. బుధవారం హైదర్‌గూడలో విలేకరులతో ఆయన మాట్లాడారు. నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లోని గాంధీ సెంటనరీ హాల్‌లో శనివారం మధ్యాహ్నం 1గంటలకు మాజీ ఎమ్మెల్సీ ఎస్.ఇంద్రసేనారెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేష్‌కుమార్‌గౌడ్, మాజీ ఎంపీలు వి.హనుమంతరావు, కే.కేశవరావు, పలువురు కార్పొరేటర్లు, పార్టీ సీనియర్ నాయకులతో పాటు ఇతర పార్టీల నేతలు హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు డాక్టర్ బి.దివాకర్‌రెడ్డి, డాక్టర్ ఎస్.వెంకటప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీ.వీ.ఆనంద్‌కు శుభాకాంక్షలు

రాంనగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర హోంశాఖ కార్యదర్శిగా నియమితులైన సీ.వీ. ఆనంద్‌ను బుధవారం పీపుల్ అండ్ పీస్ కమిటీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సయ్యద్ ముక్తార్ హుస్సేన్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



చిక్కడపల్లిలోని అరోరా పీజీ కాలేజీ ఆరంభ్ - 2025 ఓరియంటేషన్ ప్రోగ్రాం ఎంబీఏ, ఎంసీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం నిర్వహించారు. శ్రీనివాస్ తాలుక, హరికృష్ణ, అరోరా పీజీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుష్మ రామంచి, డాక్టర్ మిరాజ్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు. భవిత అవకాశాల ప్రాముఖ్యత, పలు కంపెనీల ఆవశ్యకత అంశంపై వారు విద్యార్థుల నుద్దేశించి సోదాహరణంగా వివరించారు. అరబిందో ఫార్మాసూటికల్స్‌పై విద్యార్థులకు అవకాశాలు, స్కిల్ అప్‌గ్రెడేషన్‌పై అవగాహన కల్పించారు. - రాంనగర్, ఆంధ్రజ్యోతి

బాల్యం బాగుంటేనే భవిష్యత్తు బంగారుమయం



చిన్నారులకు పోషణ మాసం కార్యక్రమంలో సీడీపీఓ కృష్ణచైతన్య, అంగన్‌వాడీ టీచర్లు

కవాడిగూడ, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : బాల్యం బాగుంటేనే భవిష్యత్ బంగారుమయంగా ఉంటుందని నాంపల్లి ప్రాజెక్ట్ సీడీపీఓ కృష్ణచైతన్య అన్నారు. కవాడిగూడ డివిజన్‌లోని బండమైసమ్మనగర్ కమ్యూనిటీ హాలు అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాన్ని సీడీపీఓ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అన్నప్రాసన, గర్భిణులకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగుపర్చడమే లక్ష్యంగా అంగన్‌వాడీ కేంద్రాలు పనిచేస్తున్నప్పటికీ సరైన పోషకాలు అందక చిన్నారుల్లో ఎదుగుదల లోపిస్తుందని అలాంటి వారిని గుర్తించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. తల్లి బిడ్డలకు మంచి ఆహారంతో పాటు పోషక ఆహారంపై అవగాహన కల్పించేందుకు పోషణ మాసోత్సవం ఉపయోగపడుతుందని ఆమె పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ బాల, టీచర్లు స్వప్న, శారద, సంతోషిణి, ధనమ్మ, కవిత, ఆయాలు భువనేశ్వరి, మీనాక్షితో పాటు అంగన్‌వాడీ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రజాదరణ బీఆర్‌ఎస్‌కే : కొప్పుల ఈశ్వర్



మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రంలో శ్రీనివాస్‌రావు తదితరులు

ముషీరాబాద్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజాదరణ బీఆర్‌ఎస్‌కు లభిస్తుందని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. బుధవారం బీఆర్‌ఎస్ భోలక్‌పూర్ డివిజన్ నాయకులు పార్టీ అభ్యర్థి సునితకు మద్దతుగా ఆ పార్టీ యువ నాయకుడు ముఠా జైసింహ ఆధ్వర్యంలో ప్రచారానికి వెళ్లి కొప్పుల ఈశ్వర్‌ను కలిశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్‌లో అన్ని వర్గాల ప్రజలు బీఆర్‌ఎస్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని బీఆర్‌ఎస్ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్, కేటీఆర్‌ల సారథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో భోలక్‌పూర్ డివిజన్ అధ్యక్షుడు వై. శ్రీనివాస్‌రావు, సీనియర్ నాయకుడు బింగి నవీన్, బీసీ సెల్ అధ్యక్షుడు ఉమాకాంత్, డివిజన్ ఉపాధ్యక్షుడు శంకర్ గౌడ్, సోషల్‌మీడియా ఇన్‌చార్జి ప్రవీణ్‌కుమార్, నాయకులు ఆజీపాషా, సైఫ్ పాల్గొన్నారు.

19న శ్రీకృష్ణ సదర్ సమ్మేళనోత్సవం



మాట్లాడుతున్న మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్ యాదవ్, పక్కన ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్

రాంనగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : దీపావళి పండగను పురస్కరించుకుని ఈనెల 19న ఉదయం 11 నుంచి సాయంత్రం 5గంటల వరకు నగరంలోని ఇందిరాపార్కు ఎదురుగా గల ఎన్టీఆర్ స్టేడియంలో శ్రీకృష్ణ సదర్ సమ్మేళనోత్సవం నిర్వహిస్తున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్, రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్‌లు వెల్లడించారు. బుధవారం ఆదర్శనగర్‌లోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శ్రీకృష్ణ సదర్ సమ్మేళనోత్సవం - 2025 పేరుతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయ పార్టీలకతీతంగా ఈ సదర్ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని నలుమూలల నుంచి యాదవులు, ప్రజలందరు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం.అరవింద్‌కుమార్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ శంకర్‌యాదవ్, యాదవ సంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం దున్నపోతులతో అంజన్‌కుమార్‌యాదవ్, అనిల్‌కుమార్‌యాదవ్‌లు సదర్ ఉత్సవం మాదిరిగా ఆడి సందడి చేశారు.

చిక్కడపల్లిలో అగ్నిప్రమాదం

చిక్కడపల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని స్ట్రీట్ నెంబర్ 10లో బుధవారం రాత్రి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైర్‌కు మంటలు అంటుకున్నాయి. రాత్రి ఏడున్నర గంటల ప్రాంతంలో విద్యుత్ ఫీడర్‌వైర్ నుంచి ట్రాన్స్‌ఫార్మర్‌కు సరఫరా అయ్యే వైర్‌కు మంటలు అంటుకుని ట్రాన్స్‌ఫార్మర్‌కు మంటలు వ్యాపించి ట్రాన్స్‌ఫార్మర్ సైతం కాలిపోయింది. స్థానికులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకున్నారు. ఫైర్‌స్టేషన్ నుంచి ఫైరింజన్ సంఘటనాస్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చారు. అయితే ఎవరికి ఎలాంటి అపాయం జరగకపోవడంతో పోలీసులు, స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

ఒగ్గుకథను విశ్వవ్యాప్తం చేసిన చుక్కా సత్తయ్య



మాట్లాడుతున్న సిరికొండ మధుసూదనాచారి, పక్కన కళా జనార్దనమూర్తి

చిక్కడపల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): ఒగ్గుకథను చుక్కా సత్తయ్య విశ్వవ్యాప్తం చేశారని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. ఎందరో మహానుభావులు పేరిట త్యాగరాయగాన సభ ఆధ్వర్యంలో జరుగుతున్న కార్యక్రమాల పరంపరలో భాగంగా బుధవారం రాత్రి చుక్కా సత్తయ్య యాదిలో సంస్మరణ సమావేశం గాన సభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న మధుసూదనాచారి మాట్లాడుతూ ప్రాథమిక విద్య స్థాయి కూడా సరిగా లేని చుక్కా సత్తయ్య చదువుకోకున్నా జ్ఞానవంతుడు అన్నారు. ఒగ్గుకథలను చెప్పడంలో ఆరితేరిన సత్తయ్య వేలాది కథలు చెప్పి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలచే అవార్డులు, రివార్డులు అందుకున్నారని వివరించారు. తెలంగాణ జానపద కళారూపమైన ఒగ్గుకథను పద్నాలుగేళ్ల వయస్సు నుంచి ఆరు దశాబ్దాలకు పైగా వివిధ ప్రాంతాల్లో చెప్పి ఈ కళారూపానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డీ పట్టా పొంది తెలుగు విశ్వవిద్యాలయంలో ఆచార్యులుగా పనిచేయడం విశేషం అన్నారు. ఆయన కథలు తెలంగాణ మాండలీకం, నిజాయితీతో కూడి భావం సామాన్య ప్రజలకు అర్థం అయ్యే రీతిలో ఉంటాయన్నారు. సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, నవ్యనాటక సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, గాయని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

'18న రాష్ట్ర బంద్‌కు సహకారం అందించాలి'

బర్కత్‌పుర, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో కల్పించిన 42శాతం రిజర్వేషన్లు జీవో 9పై రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా బీసీ జేఏసీ పిలుపునిచ్చిన రాష్ట్ర బంద్‌కు విద్యా, వ్యాపార సంస్థలు పూర్తి సహకారం అందించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కోరారు. ఈనెల 18న రాష్ట్ర బంద్ జరగనున్నదని ఇది బీసీ రిజర్వేషన్ల వ్యతిరేకులకు చెంపపెట్టు కాబోతున్నదన్నారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రవాణా వ్యవస్థను స్తంభింపచేస్తామని, ఆర్టీసీ బస్సులను డిపోలకు పరిమితం కావాలని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం మద్దతు

బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా బీసీ జేఏసీ నిర్వహిస్తున్న రాష్ట్ర బంద్‌కు తెలంగాణ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ సంఘం నేతలు తెలిపారు. కమ్మరి, వడ్రంగి, ఇత్తడి, శిలాశిల్పి, స్వర్ణకారులు స్వచ్ఛందంగా ఈ బంద్ లో పాల్గొని పూర్తి మద్దతు తెలపాలని కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షుడు డాక్టర్ లాలుకోట వెంకటాచారి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వేములవాడ మదన్‌మోహన్, ప్రధాన కార్యదర్శి చోల్లెటి కృష్ణమాచార్యులు, కోశాధికారి రాగిఫణి రవీంద్రాచారి మాట్లాడారు. విశ్వకర్మలంతా ఈ బంద్‌లో భాగస్వాములు కావాలని కోరారు.



ఎంబీభవన్‌లో సమావేశమైన బీసీ జేఏసీ, సీపీఎం నేతలు

బంద్‌కు మద్దతివ్వాలి

చిక్కడపల్లి : బీసీ రిజర్వేషన్లపై స్టే సందర్భంగా నిరసన వ్యక్తం చేస్తూ ఈనెల 18న నిర్వహించతలపెట్టిన రాష్ట్రబంద్‌కు మద్దతు ఇవ్వాలని సీపీఎం నేతలకు బీసీ జేఏసీ నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆర్టీసీ క్రాస్‌రోడ్‌లోని ఎంబీభవన్‌కు చేరుకున్న వారు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్, ఎంపీ ఆర్ కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్, వీజీఆర్ నారగోని, రాజారాంయాదవ్, గుజ్జ కృష్ణ, వేముల రామకృష్ణ, విక్రమ్ గౌడ్, కనకాల శ్యాం, ఉదయ్‌నేత, పి. శ్రీధర్, గోపీ పాల్గొన్నారు.

తెలంగాణ బంద్‌కు టీజేఎస్ మద్దతు

చిక్కడపల్లి, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి): బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడాన్ని నిరసిస్తూ ఈనెల 18న జరుపతలపెట్టిన బీసీ జేఏసీ రాష్ట్ర బంద్ పిలుపుకు తెలంగాణ జనసమితి పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సందర్భంగా బుధవారం గాంధీనగర్ డివిజన్‌లోని అరుంధతినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీజేఎస్ ముషీరాబాద్ నియోజకవర్గ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి బీసీ రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. బీసీ సంఘాల పిలుపుకు మద్దతుగా నగర ప్రజలందరూ పాల్గొని బీసీల శక్తిని, ఐక్యతను తెలియజేయాలన్నారు. సమావేశంలో గాంధీనగర్ డివిజన్ టీజేఎస్ అధ్యక్షుడు రవీందర్‌యాదవ్, డివిజన్ నాయకులు సత్యనారాయణ, వెంకటేష్, వీరేశం పాల్గొన్నారు.

వీజేఎస్ సంపూర్ణ..



మాట్లాడుతున్న మాసంపల్లి అరుణ్‌కుమార్

రాంనగర్ : బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని విద్యార్థి జనసమితి(వీజేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు మాసంపల్లి అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ ఐక్యకార్యాచరణ కమిటీ (బీసీ జేఏసీ) బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు వీజేఎస్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. బీసీ బిల్లు ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైనే ఉందన్నారు.

సేవాలాల్ సేన..

రాంనగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీలు తలపెట్టిన బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు సేవాలాల్ సేన జాతీయ అధ్యక్షుడు సంజీవనాయక్ పేర్కొన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేమెంతో మాకు అంత వాటా కావాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ ఇవ్వడంలో కేంద్ర ప్రభుత్వానికి అంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. బీసీల బంద్‌కు సకల జనుల మద్దతు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ ఎరుకల సంఘం అధ్యక్షుడు కోనేటి నర్సింహ, ఎస్సీ, ఎస్టీ మాజీ కమిషన్ సభ్యులు ఎల్‌హెచ్‌పీఎస్ అధ్యక్షుడు రాంపాల్‌నాయక్, ప్రొఫెసర్ అశోక్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు బానోతు హుస్సేన్‌నాయక్, ఓయూ జేఏసీ నాయకులు డాక్టర్ నెహ్రూనాయక్, శరత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ..

రాంనగర్, అక్టోబరు 15(ఆంధ్రజ్యోతి) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రాష్ట్ర బంద్‌కు సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మద్దతు ప్రకటించినట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.సూర్యం ప్రకటించారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినా రాష్ట్ర గవర్నర్, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా ఉందని పేర్కొన్నారు.